సంక్షేమ రథసారథి జగన్‌మోహన్‌రెడ్డి

కనిగిరి రూరల్: సమర్థ పాలకుడు, ప్రజా సంక్షేమ రథసారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్ భవన్‌లో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డిల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ రాజ్యం కొనసాగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం జగన్ నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్లు, వైస్ ఎంపీపీ లు పులికాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, జి. ధనుంజయ్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, వాసవీ సత్రసముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, తమ్మినేని సుజాత, ఎస్కే జిలాని, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సయ్యద్ రిజ్వానా ఖాలక్, దేవకి సత్యావతి, దేవరాజ్, దేవకి రాజీవ్, దాసరి మురళీ, రామనబోయిన శ్రీను, ప్యారీజాన్, పార్టీ యూత్ పట్టణ, మండల అధ్యక్షులు డాక్టర్ రసూల్, మాలీ, ఏఎంసీ డైరక్టర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు రొట్టెలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం 8వ సచివాలయఆవరణలో కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

పామూరు: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం స్థానిక అనిల్‌గార్డెన్స్‌లో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించి అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల నడుమ కేక్‌నుకోసి పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు గంటా రమణయ్య, మహంకాళి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో 3 వేల మందికి అన్నదానం చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ సెంట్రింగ్‌చాంద్‌బాషా, వైస్ ఎంపీపీ ఏసురత్నం, మాజీ వైస్‌ఎంపీపీ పువ్వాడి రాంబాబు, యూత్ మండల అధ్యక్షుడు వైవీ సాయికిరణ్, కోఆప్షన్ నాయబ్‌రసూల్, ఏఎంసీ డైరెక్టర్ ధనలక్ష్మి, జమీలాబేగం, కందుల శ్రీనివాసులురెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి తిరిగి రాష్ట్రానికి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎంగా చేయాలన్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసల రెడ్డి, సచియాలయాల గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్ కత్తిరా జారావు, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు చెక్కా రాము, ఉపసర్పంచ్ ఏరువ వెంటరెడ్డి, చిట్యాల నాగార్జున్‌రెడ్డి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: పేదల పక్షపాతి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్ అన్నారు. మరపగుంట్లలో సీఎం జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ స్థానిక నాయకులతో కలిసి కేక్‌కట్‌చేశారు. జిల్లెలపాడులో మేడం ఆదిరెడ్డి ఆధ్వర్యంలో, కె.అగ్రహారంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మారం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో, పి.నాగులవరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఆరెకటిక రాష్ట్ర చైర్మన్ దాదా కుమారి లక్ష్మి, పార్టీ నాయకులు వై.నాగూర్‌యాదవ్, టి.నాని, ఎలికె రమణయ్య, కేలం అంకిరెడ్డి, కేలం కొండారెడ్డి, శేఖర్, ముత్తిరెడ్డి వెంకటరమణయ్య, సామ్సన్, గౌర్రెమచ్చు రమణయ్య, బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమల్లో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శనం, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం జనరల్ సెక్రటరీ ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు ఉండేల వెంగలరెడ్డి, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, సర్పంచ్ బాలసాని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: నవరత్నాల పథకాలతో రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలను అందించిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీటీసీ కార్యాలయంలో, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి కార్యాలయంలో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్‌ను కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ కులం, మతం, పార్టీ వర్గాల కతీతంగా అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను అందిచేసినట్లు చెప్పారు. జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, దద్దాల నారాయణయాదవ్, ఎంపీపీ ప్రకాశం, మాజీ ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నట్లు చెప్పారు. వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, సర్పంచ్ రవీంద్రారెడ్డి, దమ్ము వెంకటయ్య, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మిట్లా రమేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, హనుమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేజీబీవీలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు కేక్ కోసి పంచిపెట్టారు. స్థానిక సెంటర్‌లో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, ఏఎంసీ డైరెక్టర్ కత్తులపల్లి రమణారెడ్డిలు కేక్‌నుకోసి పంచిపెట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పలువురు నాయకులు ఏఎంసీ డైరెక్టర్‌గా ఎన్నికైన కత్తులపల్లి రమణారెడ్డిని ఘనంగా సన్మానించారు.జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి బజాజ్‌బుజ్జి, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొలుల వెంకటేశ్వరరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీచైర్మన్ దుగ్గిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పట్టణంలోని ఒకటవ వార్డు సచివాలయం పరిధిలో కౌన్సిలర్‌లు, గృహసారధులు, కన్వీనర్లు ఆధ్వర్యంలో సీఎం వైస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీను, వేల్పుల వెంకటేశ్వర్లులు జన్మదిన కేక్‌ను కట్ చేశారు. వైస్ చైర్మన్ పులి కాంతి గోవర్ధన్‌రెడ్డి, తమ్మినేని సజాతరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జి.అబ్రహం లింకన్, మీరావలి, ఎస్కే ఖాజా, ఎస్కే జానీ, సందాని, కాస్తాల బాలాజీ, నాగమణి, నాగూర్‌బీ, భారతి, డి.రవి పాల్గొన్నారు.

మర్రిపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరముందని ఎంపీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు బోద రమణారెడ్డి, మర్రిపూడి సొసైటీ అధ్యక్షుడు బీవీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ కె.భాస్కర్, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, కోండ్రు ఇజ్రాయిల్, గంగిరెడ్డి రమణారెడ్డి నర్సింహారావు పాల్గొన్నారు.

పొన్నలూరు: పొన్నలూరులో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, కంచర్ల రవణయ్య, గొల్లపూడి రవణయ్య, మన్నెం చినవెంకటేశ్వర్లు, ఎస్కే మస్తాన్, ముత్తంగి మహేష్, నారపురెడ్డి మహేష్, మెండా శ్రీరాములు, బాలు ఈశ్వర్‌రెడ్డి, మాదాల శ్రీను, బడుగు సత్యకుమార్, లెక్కల కృష్ణారెడ్డి, గొడపేరు విజయ్, దరిమడుగు కొండలరావు, కిలనేని మాలకొండయ్య, పెరుగు కోటేశ్వరరావు, దగ్గుపాటి శ్రీను పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండల కేంద్రమైన జరుగుమల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. జిల్లా ప్రచార విభాగం జాయింట్ సెక్రటరీ కొండూరి ప్రశాంతరెడ్డి, మండల కన్వీనర్ బత్తిన మదన మనోహర్, జరుగుమల్లి సర్పంచ్ కసుకుర్తి పున్నారావు, నాయకులు దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, ఎం.జయరామిరెడ్డి, పల్లా అనూరాధ, కుండా చెంచిరెడ్డి, భాస్కరరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఆయుర్వేద వైద్యశాల పక్కన వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జరుగుమల్లి సంగిల్ విండో అధ్యక్షుడు దగ్గుమాటి బూసిరెడ్డి, మారెడ్డి జయరామిరెడ్డి, పుట్టా సుబ్బారెడ్డి, పుట్టా అంజిరెడ్డి పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండల కేంద్రంలోని కందుకూరు రోడ్డు సెంటర్, డాక్టర్ శివరామిరెడ్డి ఆస్పత్రి వద్ద గురువారం సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శివరామిరెడ్డి ఆస్పత్రి వద్ద జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ కేక్ కట్ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కందుకూరు రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, షేక్ పటేల్ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజలకు అన్నదానం చేశారు. ఎంపీపీ రవికుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ షేక్ షకీలా, పార్టీ నేతలు శీలం రాము, యనమల మాధవి, షేక్ సుల్తాన్, షేక్ కరీం, పఠాన్ రియాజ్, షేక్ నౌషాద్, రాపూరి ప్రభావతి, చుక్కా కిరణ్‌కుమార్, చిమట శ్రీను, చిడిపూడి కృష్ణారెడ్డి, చామల ఉదయశంకరరెడ్డి, రావినూతల అంకయ్య, మాదాల శంకర్, స్వాములు పాల్గొన్నారు.

టంగుటూరు(మర్రిపూడి): సీఎం జగన్ జన్మదిన వేడుకలను టంగుటూరులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి విగ్రహం సెంటర్‌కు ర్యాలీగా వెళ్లి వైఎస్సార్, అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్, పూలే విగ్రహాలకు నివాళులర్పించారు. అక్కడి నుంచి మంత్రి సురేష్‌కు ఆహ్వానం పలికేందుకు వల్లూరు చేరుకున్నారు. మాజీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో పీడీసీసీబీ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, పుట్టా వెంకట్రావు, ఆనం సత్యన్నారాయణరెడ్డి, కె.సురేంద్ర, రామకృష్ణ, పి.కమలాకర్, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు ఘన స్వాగతం

సింగరాయకొండ(కొండపి): వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు పార్టీ శ్రేణులు అఖండ స్వాగతం పలికారు. గురువారం కొండపిలో నియోజకవర్గ పాస్టర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు మంత్రి సురేష్ హాజరయ్యారు. తొలుత వల్లూరమ్మ దేవస్థానంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద వైఎస్సార్ సీపీ టంగుటూరు మండలాధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో, కె.ఉప్పలపాడులో సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. దారిపొడవునా నాయకులు, కార్యకర్తలు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కొండపి బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి మంత్రి పూలమాల వేసి జగన్ పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగం, బి.ఉపేంద్ర, జేసీఎస్ కన్వీనర్ జి.మురళి పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


ర్యాలీగా వస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్


మరపగుంట్లలో కేక్‌కట్‌చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్


పామూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఇతర నేతలు


హెచ్‌ఎంపాడులో కేక్ కట్ చేస్తున్న నేతలు


పీసీపల్లి వైఎస్సార్ భవన్‌లో కేక్ కట్ చేస్తున్న నేతలు


కేక్ కట్ చేస్తున్న పీడీసీసీబీ చైర్మన్ వైఎంప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీలు


కేజీబీవీలో కేక్ పంచిపెడుతున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు


జరుగుమల్లిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతున్న నాయకులు


మర్రిపూడి ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు


పొన్నలూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


సింగరాయకొండ : కందుకూరు రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు


టంగుటూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


సింగరాయకొండ : కేక్ కట్ చేస్తున్న డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి

రాష్ట్రంలో జనరంజక పాలన


లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

వెలిగండ్ల: సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకుని వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ధర్మపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని మరపగుంట్లలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రామధుసూదన్‌యాదవ్ స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయసిబ్బంది, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందిన సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల వల్ల ఆర్థిక లబ్ధి పొంది అభివృద్ధి చెందుతున్న తీరుపై లబ్ధిదారులతో మాట్లాడి బుక్‌లెట్లు అందజేశారు. గ్రామంలో స్థలాలు, కాలనీలు మంజూరు చేయించాలని కోరగా అర్హత ఉంటే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతర్గత రోడ్లు వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా గడప గడపకూ కార్యక్రమం పూర్తయిన తరువాత సచివాలయానికి రు.20 లక్షల నిధులు మంజూరవుతాయని వాటిని ప్రాధాన్యతా క్రమంలో అవసరమైన పనులకు ఉపయోగించి సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పేదల పక్షాణ నిలిచి ధర్మపాలన అందించిన జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బుర్రా అన్నారు. వైఎస్సార్ ఆసరా, ఈబీసీనేస్తం, వైఎస్సార్ చేయూత, సున్నావడ్డీ పథకాలతో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎంతో తోడ్పాటునందిస్తోందని వీటిని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఆరెకటిక రాష్ట్ర చైర్మన్ దాదాకుమారి లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు వై.నాగూర్‌యాదవ్, కొండారెడ్డి, కేలం అంకిరెడ్డి, శేఖర్, టి.నాని, ఎల్. రమణయ్య, కే.వెంకట్రామయ్య, గంజి రవీంద్ర పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో గురువారం మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. చెకుముకి టాలెంట్ పరీక్షలో మహమ్మదాపురం జిల్లా పరిషత్ విద్యార్థుల గ్రూపు ప్రథమ స్థానంలో, చిన్నముప్పళ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో, హెచ్‌ఎంపాడు జిల్లా పరిషత్ విద్యార్థులు తృతీయస్థానంలో నిలిచారు. హెచ్‌ఎం జీవీ సురేష్‌బాబు విజేతలకు బహుమతులు అందజేశారు. జేవీవీ ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య,నాళి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు


జరుగుమల్లిలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిర్మల


విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ


పొన్నలూరు విద్యార్థినికి ట్యాబ్ అందజేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ


మర్రిపూడిలో 8 తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ వెంకటరెడి

పొన్నలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాల్లో గురువారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు అందజేస్తోందన్నారు. చదువుతోనే పేదల జీవితాలు బాగుపడతాయని నమ్మి, రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, ఎంపీడీఓ కల్పన, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, ఎంఈఓలు రవి చంద్రబాబు, హరిబాబు, హెచ్‌ఎం వెంకట్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని కాకర్ల, మర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ వాకా వెంకటరెడ్డి చేతులమీదుగా గురువారం ట్యాబ్‌లు అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.భాస్కర్, హెచ్‌ఎం రెబ్బా వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు కె.ఇజ్రాయిల్, ఇనుకొల్లు మాదిరెడ్డి, ఇన్‌చార్జి హెచ్‌ఎం కిషోర్‌కుమార్, మేశం శివన్నారాయణ, చీమల నర్సయ్య, రావులపల్లి నర్సింహారావు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రమణారావు, సౌందర్య, రమాదేవి, జయలక్ష్మి పాల్గొన్నారు.

జరుగుమల్లి: విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలనే ఉద్దేశంతో 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లు అందిస్తోందని ఎంపీపీ బెల్లం నిర్మల పేర్కొన్నారు. గురువారం సీఎం జగన్ జన్మదినం సందర్భంగా జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 71 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఈఓ నాగేంద్రవదన్, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, సర్పంచి కసుకుర్తి పున్నారావు, డి.శంకరరెడ్డి, హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌కు డిజిటల్ విద్య ప్రోత్సాహం

సీఎస్‌పురం(పామూరు): విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ పొందేందుకే ప్రభుత్వం డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను అందజేస్తున్నదని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయంలో గురువారం ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాలలోని 40 మంది 8వ తరగతి విద్యార్థినులకు వివిధ సబ్జెక్ట్‌లతో కూడిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కేజీబీవీ ఎస్‌ఓ షేక్.రేష్మ, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బజాజ్‌బుజ్జి, కమ్మనేతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

పామూరు: సామాజిక న్యాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్యలు అన్నారు. స్థానిక అనిల్‌గార్డెన్స్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ వైస్.చైర్మన్‌గా ఎన్నికైన మైనారిటీ నాయకులు షేక్.సెంట్రింగ్ చాంద్‌బాషా, డైరెక్టర్‌గా ఎన్నికైన గాజులపల్లి ధనలక్ష్మిని ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ ఏసురత్నం, మాజీ వైస్ ఎంపీపీ రాంబాబు, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, కోఆప్షన్ నాయబ్‌రసూల్, గోవిందయ్య, మార్కు పలువురు పాల్గొన్నారు.

ఈ క్రాప్ తప్పనిసరి

పీసీపల్లి: రైతులు సాగు చేసే ప్రతి పంటను ఈ క్రాప్ చేయించాలని వ్యవసాయాధికారి వెంకటస్వామి తెలిపారు. మండల పరిధిలోని తలకొండపాడు ఆర్‌బీకే పరిధిలో ఆరబెట్టిన వరిఓదెలను ఆయన బీమా ఏజెంట్ నాగార్జునతో కలసి పరిశీలించారు. పంటను ఈక్రాప్ చేయించడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలకు పంట చేతికి రాకపోతే పంట బీమా వర్తిస్తుందన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పామూరు: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని రావిగుంటపల్లె, మార్కొండాపురం గ్రామాల్లో గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఎంఈఓ కరుణకుమారి, ఏఓ రాధ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

26 నుంచి ఆడుదాం ఆంధ్రా

హనుమంతునిపాడు: ఆడుదాం ఆంధ్రా క్రీడలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీడీలు, పీఈటీలు, వీఆర్‌ఓలు, కార్యదర్శులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, బాల్ బాడ్మింటన్, వాలీబాల్ క్రీడల నిర్వహణకు కోర్టులు సిద్ధం చేయాలని సూచించారు. ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓల పర్యవేక్షణలో క్రీడలు నిర్వహిస్తారన్నారు. ఎంఈఓ ఎస్.రమణయ్య, పీడీలు, పీఈటీలు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షలు పోటీతత్వాన్ని పెంచుతాయి

సీఎస్‌పురం(పామూరు): ప్రతిభాపరీక్షలు విద్యార్థుల్లో జ్ఞానాన్ని వెలికితీయడంతో పాటు పోటీతత్వాన్ని పెంచుతాయని జేవీవీ జిల్లా నాయకుడు మాలకొండారెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో జేవీవీ దస్థాయి చెకుముకి ప్రతిభాపరీక్షలు నిర్వహించారు. ప్రతిభాపరీక్షల్లో జెడ్పీహెచ్‌ఎస్ చింతపూడి నాగులవరం విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు. ద్వితీయస్థానంలో జెడ్పీహెచ్‌ఎస్ శీలంవారిపల్లె, తృతీయస్థానం జెడ్పీహెచ్‌ఎస్ డీజీపేట విద్యార్థులు నిలవగా వారికి ప్రశంసాపత్రాలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. హెచ్‌యం ఖాదరున్నీసాబేగం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్లోరోసిస్ వ్యాధిపై జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ వేమా అనీల్ కుమార్ అవగాహన కల్పించారు. జిల్లాలో ఫ్లోరిన్ వ్యాధిగ్రస్తులు ప్రస్తుతం 44 వేల మంది ఉన్నారని, వ్యాధిపై ప్రస్తుతం సర్వే జరుగుతుందన్నారు. ఈ వ్యాధి సోకకుండా ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు ఫ్లోరిన్ లేని నీటిని తాగాలన్నారు. హెచ్‌ఎం జీవీ సురేష్‌బాబు, డాక్టర్ సి. సంధ్యా, సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అనీల్ కుమార్